క్లుప్తంగా

రథోత్సవంలో నేతలు



రథోత్సవంలో నీలంమధు తదితరులు

జిన్నారం(పటాన్‌చెరు): జిన్నారం మండలంలోని మంగంపేట గ్రామంలో నిర్వహించిన సీతారామ చంద్ర స్వామి రథోత్సవ కార్యక్రమంలో సోమవారం ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు. స్వామివారి కృపతో ప్రజలు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. జిన్నారం ఎంపీపీ రవీందర్‌గౌడ్, చిట్కుల్ సర్పంచ్ నీలం మధు, వైస్ ఎంపీపీ రమేశ్‌లతో పాటు ఆయా గ్రామాల నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. చిట్కుల్ సర్పంచ్ నీలం మధుకు గ్రామ యువకులు, మహిళలు భారీగా ఆహ్వానం పలికారు. స్వామివారి కృపతో ప్రజలు సంతోషంగా ఉండాలని నీలం మధు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ ప్రభాకర్, సర్పంచ్ వెంకటయ్య, ఎంపీటీసీ సభ్యుడు వెంకటేశంగౌడ్ పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం



వంశీని సన్మానిస్తున్న శ్రీకాంత్‌గౌడ్

పటాన్‌చెరు టౌన్: మండల పరిధిలోని ముత్తంగి గ్రామానికి చెందిన వంశీశాస్త్రి కళానిలయం, సాంస్కృతిక సంఘం సేవాసంస్థ ద్వారా 'వైదిక ధర్మాచరణ విభూషణ రత్న అవార్డు' హైదరాబాద్ లో అందుకున్నాడు. విషయం తెలుసుకున్న బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడీల శ్రీకాంత్ ఇస్నాపూర్ తన కార్యాలయంలో సోమవారం వంశీశాస్త్రిని శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్‌కె యువసేన సభ్యులు ధన్‌రాజ్, దుర్గా సాయి, రాము, నవీన్, వినీత్, రాకేష్ పాల్గొన్నారు.

మౌలిక వసతులకు పెద్ద పీట



మురుగునీటి కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు: గ్రామాల పరిధిలో నూతనంగా ఏర్పడుతున్న కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అమీన్‌పూర్ మండలం కిష్టారెడ్డిపేట గ్రామ పరిధిలోని కల్యాణ్ ఎస్టేట్స్ కాలనీలో 70 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న అంతర్గత మురుగునీటి కాలువల నిర్మాణ పనులకు సోమవారం నేతలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, ఎంపీపీ దేవానందం, జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, సర్పంచ్ కృష్ణ, వైస్ ఎంపీపీ సునీత సత్యనారాయణ, బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సీపీఆర్‌పై అవగాహన

నారాయణఖేడ్: పోలీసు అధికారులు, సిబ్బందికి ఖేడ్ మున్సిపాలిటీ కార్యాలయంలో వైద్యులు సోమవారం సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. సందేహాలను నివృత్తి చేశారు. డీఎస్పీ జె.వెంకట్‌రెడ్డి, ఎస్ఐ వెంకట్‌రెడ్డి, ఏఎస్ఐలు, కానిస్టేబుళ్లు, హోంగార్డులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల అందజేత

నారాయణఖేడ్: మండలంలోని జూకల్‌కు చెందిన అనాథలైన వృద్ధులు నామాల తులశమ్మ, గైని గంగయ్య జీవనం దుర్భరంగా మారి ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్నారు. విషయం తెలుసుకొని విగ్రాం రామాగౌడ్ పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ విగ్రాం శ్రీనివాస్‌గౌడ్ గ్రామానికి వెళ్లి ఇద్దరికి నెలకు సరిపడా నిత్యావసర సరుకులను అందజేశారు. ట్రస్టు సభ్యులు అంజాగౌడ్, మహంకాళి కృష్ణమూర్తి పాల్గొన్నారు.

నిమ్జ్ భూ నిర్వాసితుల ఆందోళన



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న నిమ్జ్ భూ నిర్వాసితులు

న్యాల్‌కల్(జహీరాబాద్): నిమ్జ్ భూములకు సంబంధించిన సమస్యను పరిష్కరించాలని కోరుతూ సోమవారం భూ నిర్వాసితులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. మామిడ్గి, న్యామతాబాద్, రేజింతల్ తదితర గ్రామాల భూ నిర్వాసితులు తహసీల్దార్ కార్యాలయం ముందు బైఠాయించారు. నిమ్జ్‌లో గుర్తించిన భూములకు రిజిస్ట్రేషన్లు కావడం లేదని, బ్యాంకుల్లో రుణాలు కూడా పొందలేని పరిస్థితి ఉందని ఫలితంగా తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

కబ్జా.. ఆపై కట్టడాలు



బొల్లారం వెళ్లే దారిలో కాల్వపై వెలసిన నిర్మాణాలు

- గండిగూడలో ప్రభుత్వ భూముల ఆక్రమణలు
- జీఓ 59 దరఖాస్తు చేసుకోవచ్చంటూ అమ్మకాలు

పటాన్‌చెరు: సుల్తాన్‌పూర్ మెడికల్ డివైజెస్ పార్కుకు సమీపంలోని గండిగూడ, దాయర గ్రామాల్లో ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం అవుతున్నాయి. గండిగూడ నుంచి బొల్లారం వెళ్లే దారిలో ప్రభుత్వ స్థలాల్లో చిన్న గదులు నిర్మించి వాటిని కబ్జా చేస్తున్నారు. ఆయా పార్టీల నాయకులు, గ్రామపెద్దల అండదండలతో ఈ కబ్జాలు కొనసాగుతున్నాయి. జీఓ నంబరు 59 కింద దరఖాస్తు చేయవచ్చని చెబుతూ, వాటిని అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. ఆసానికుంట కాల్వలను కూడా పూడ్చి వేసి ఆక్రమణలకు తెరలేపారు. రాత్రికిరాత్రి ఆ గ్రామాల పరిధిలో భూములు కబ్జాపరమవుతున్నాయి. బొల్లారం పారిశ్రామికవాడకు సమీపంలో ఉండటంతో పాటు కొత్తగా వచ్చిన సుల్తాన్‌పూర్ పారిశ్రామికకేంద్రం కూడా అభివృద్ధి చెందుతుండటంతో ఈ ప్రాంతంలో భూముల ధరలకు రెక్కలు వచ్చాయి. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చి స్థిరపడిన కార్మికులను టార్గెట్ చేసి భూములు కబ్జా చేసి కట్టిన ఇళ్లు, స్థలాలను అమ్ముతున్నారు. వంద గజాల స్థలం రూ.పది నుంచి పదిహేను లక్షలు చెబుతున్నారు. పంచాయతీ నుంచి ఇంటి నంబర్లు ఇప్పిస్తామని చెప్పి కబ్జాలు చేస్తున్నారు. ప్రభుత్వ, చెరువుకాల్వల భూముల అన్యాక్రాంతాన్ని ఆపాలని స్థానికులు కోరుతున్నారు.

కబ్జాలను నిరోధిస్తాం



ప్రభుత్వభూముల కబ్జాలను నిరోధిస్తాం. ఇది వరకే ఆక్రమణలను తొలగించాం. మండల పరిధిలో ప్రభుత్వ భూములను కాపాడేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం. కబ్జాదారులపై క్రిమినల్ కేసులను కూడా పెడతాం.

– దశరథ్, అమీన్‌పూర్ తహసీల్దార్

రోడ్డు పనులకు ఎమ్మెల్యే భూమిపూజ



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్: రహదారులతోనే గ్రామాలు, తండాల అభివృద్ధి సాధ్యమని ఖేడ్ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి తెలిపారు. నిజాంపేట మండలం మాణిక్‌నాయక్ తండా పంచాయతీ పరిధిలోని గడ్డతండాకు బీటీ రోడ్డు పనులను సోమవారం ఆయన భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 39 గిరిజన తండాలకు బీటీ రోడ్ల కోసం రూ.45కోట్లు మంజూరు చేయించామన్నారు. జెడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్‌నాయక్, బీఆర్ఎస్ అధ్యక్షులు పరమేశ్వర్, రమేశ్ చౌహాన్, సర్పంచ్ విఠల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అన్నివర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



మహిళా సమాఖ్య భవనం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి తదితరులు

జిన్నారం(పటాన్‌చెరు): అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పథకాలను అమలు చేస్తున్నారని, వీటిని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి సూచించారు. గుమ్మడిదల మండలంలోని దోమడుగు, అన్నారం గ్రామాల్లో రూ. 75లక్షలతో చేపట్టిన, చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు సోమవారం ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేపట్టారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ మారుమూల గ్రామాలను సైతం అభివృద్ధి చేసేలా ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందన్నారు. పారిశ్రామిక వాడల్లోని గ్రామాలను అభివృద్ధి చేసేలా పరిశ్రమలు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రవీణ, జెడ్పీటీసీ సభ్యుడు కుమార్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలి

నారాయణఖేడ్: ఖేడ్ నియోజకవర్గానికి సంబంధించి మత్స్య సహకార సంఘాల్లో సభ్యత్వాల నమోదును వేగవంతం చేయాలని ఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సంబంధిత శాఖ అధికారులను కోరారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో మత్స్యశాఖ ఏడీ సతీష్ కుమార్ తదితరులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1, 154 మంది కొత్తగా నమోదు కావాల్సి ఉండగా.. ఇప్పటివరకు 305 మందిని మాత్రమే నమోదు చేశారన్నారు.

యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

జహీరాబాద్‌టౌన్: మండలంలోని యువతకు పరిశ్రమల యాజమాన్యం ఉపాధి అవకాశాలు కల్పించాలని వివేకానంద ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నాలెడ్జ్ అండ్ సర్వీసెస్(వికాస్) చైర్మన్ కొత్తకాపు లక్ష్మారెడ్డి కోరారు. పట్టణంలోని పస్తాపూర్ వేద ఐటీఐలో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఇండియా లిమిటెడ్ కంపెనీ సాయంతో వికాస్ ఆధ్వర్యంలో వృత్తి నైపుణ్య శిక్షణ తరగతులను నిర్వహించారు. శిక్షణ తరగతుల్లో పాల్గొన్న 30 మందికి సోమవారం సర్టిఫికెట్లను అందజేశారు.

అభ్యంతరాలు లేని ఇంటి స్థలాల క్రమబద్ధీకరణ

జహీరాబాద్‌టౌన్: ప్రభుత్వ భూముల్లో ఇల్లు కట్టుకున్న పేదలు స్థలాల క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ స్వామి కోరారు. తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల్లో 2 జూన్ 2020 వరకు ఇల్లు కట్టుకున్న వారు ఈ స్కీమ్‌కు అర్హులన్నారు.

వలంటీర్లకు సర్టిఫికెట్ల ప్రదానం

జహీరాబాద్‌టౌన్: మండలంలోని అల్గోల్ గ్రామంలో ఆచార్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్–1 ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరం వలంటీర్లకు సోమవారం సర్టిఫికెట్లను ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ట్రాన్స్‌కో అకౌంట్ డిపార్టుమెంట్ అధికారి నాగరాజు శిబిరం విజయవంతంగా పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హరికుమార్, ప్రోగ్రాం అధికారి రామచంద్రం, అధ్యాపకులు దత్తు, రమేశ్‌లు పాల్గొన్నారు.

ఘనంగా గాథపూజ

నారాయణఖేడ్: పట్టణంలోని రామ మందిరంలో సప్తహా కార్యక్రమాన్ని పురస్కరించుకొని సోమవారం గాథ పూజను అంతర్గాం పీఠాధిపతి కరణ్ గజేంద్ర భారతి మహారాజ్ నిర్వహించారు. అనంతరం బాల కీర్తన కారుడు యోగేశ్వర్ మహారాజ్ ఆధ్వర్యంలో కీర్తన నిర్వహించారు.

బీఆర్ఎస్‌ను బలోపేతం చేయాలి

సంగారెడ్డి మున్సిపాలిటీ: బీఆర్ఎస్ బలోపేతమే లక్ష్యంగా ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఆ పార్టీ నాయకులు చౌటకూరు మండల ఇన్‌చార్జి జగదీశ్వర్ అన్నారు. సోమవారం పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు శివకుమార్, ఉపాధ్యక్షులు పట్లోళ్ల దర్శన్ రెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధికారుల గైర్హాజరుపై ఆగ్రహం

కల్హేర్(నారాయణఖేడ్): గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం పని చేస్తుందని కల్హేర్ ఎంపీపీ సుశీల. జెడ్పీటీసీ నర్సింహారెడ్డి తెలిపారు. సోమవారం కల్హేర్ మండలంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వివిధ సమస్యలను సభ్యులు అధికారుల దృష్టికి తెచ్చారు. వివిధ శాఖల అధికారులు గైర్హాజరు కావడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సంగ్రామ్, డిప్యూటీ తహసీల్దార్ సయ్యద్ ఉమర్ పాషా, ఏఓ శశాంక్, వైస్ ఎంపీపీ నారాయణరెడ్డి, కోఆప్షన్ సభ్యులు ఎంఏ.ఘని, సర్పంచ్‌లు కిష్టారెడ్డి, శ్రావణ్ కుమార్, లచ్చవ్వ, ఎంపీటీసీలు కిషన్‌నాయక్ పాల్గొన్నారు.

కేతకిలో చెన్నూరు జడ్జి పూజలు



కేతకి ఆలయంలో జడ్జి

ఝరాసంగం(జహీరాబాద్): దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన కేతకి సంగమేశ్వర ఆలయంలో మంచిర్యాల జిల్లా చెన్నూరు సివిల్ కోర్టు జడ్జి సీహెచ్.సంపత్ ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం ఆలయానికి వచ్చిన ఆయనకు పూర్ణకుంభంతో ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా ఆలయ ఆవరణలో పాద ప్రక్షాళన చేసి గర్భగుడిలోని పార్వతీపరమేశ్వరులకు అభిషేకం, కుంకుమార్చన, మహా మంగళహారతి తదితర ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలు అందించి, పూలమాల, శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర పథకాలు దేశానికే ఆదర్శం

పటాన్‌చెరు టౌన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం పటాన్‌చెరు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 43 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా మంజూరైన 43 లక్షల రూపాయల విలువైన చెక్కులను కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌లతో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ కుమార్ గౌడ్, తహసీల్దార్ పరమేశం, ఎంపీడీఓ బన్సీలాల్, ఎంపీఓ హరిశంకర్‌గౌడ్, వెంకట్ రెడ్డి, పాల్గొన్నారు.

బసవ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

- మంత్రి హరీశ్‌రావుకు వినతిపత్రం అందజేత



వినతిపత్రం అందజేస్తున్న శివకుమార్, గౌరీశంకర్

సంగారెడ్డి మున్సిపాలిటీ: బసవ జయంతిని అధికారికంగా నిర్వహించాలని కోరుతూ డీసీఎంఎస్ ఉమ్మడి జిల్లా చైర్మన్, వీరశైవ లింగాయత్ జిల్లా అధ్యక్షుడు మల్కాపురం శివకుమార్ మంత్రి హరీష్ రావుకు సోమవారం హైదరాబాద్‌లో వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయిలో బసవ జయంతిని ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు. ఆయన వెంట ఉమ్మడి మెదక్ జిల్లా వీరశైవ లింగాయత్ జనరల్ సెక్రెటరీ గౌరీశంకర్ ఉన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్ రెడ్డి

హత్నూర (సంగారెడ్డి): గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. సోమవారం ఎంపీపీ అధ్యక్షులు వావిలాల నరసింహులు అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం నిధులను మంజూరు చేస్తోందన్నారు. అనంతరం సీడీపీఓ రేణుకతో కలిసి ఎమ్మెల్యే చేతులమీదుగా గర్భిణులకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉపాధ్యక్షురాలు లక్ష్మి, తహసిల్దార్ పద్మావతి, ఎంపీడీవో శారదాదేవి, పీఏసీఎస్ చైర్మన్ దుర్గారెడ్డి,

ఆర్టీసీ బస్సు ప్రారంభం

హత్నూర (సంగారెడ్డి): మండల పరిధిలోని సిరిపురం నుంచి నూతనంగా పటాన్‌చెరువు వరకు ఆర్టీసీ బస్సును రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతలక్ష్మారెడ్డి,ఎమ్మెల్యే మదన్ రెడ్డిలు సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ నర్సింలు, పీఏసీ చైర్మన్ దుర్గారెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ బుచ్చిరెడ్డి, బీఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ రవీందర్నాయక్ నాయకులు నరేందర్, వెంకటరెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య పోరాటస్ఫూర్తి ఆదర్శం



దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్: దొడ్డి కొమురయ్య పోరాటస్ఫూర్తి ప్రతీ ఒక్కరికి ఆదర్శమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం ఖేడ్ మండలం జూకల్ శివారులో డబుల్‌బెడ్‌రూం ఇళ్ల వద్ద దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య పోరాటస్ఫూర్తిని గుర్తించి ప్రభుత్వం జయంతి, వర్ధంతిలను అధికారికంగా నిర్వహించాలని ఉత్తర్వులిచ్చిందన్నారు. ఖేడ్ జెడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మీబాయి రవీందర్ నాయక్, నియోజకవర్గ కురుమ సంఘం అధ్యక్షులు ప్రభాకర్, ఉపాధ్యక్షులు మల్‌గొండ, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు పరమేశ్వర్, అంజాగౌడ్, జైపాల్‌కురుమ తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపూర్‌లో

సదాశివపేట రూరల్ (సంగారెడ్డి): వెంకటాపూర్ లో కురుమ సంఘం అధ్యక్షుడు, ఎంపీటీసీ ఒగ్గు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గొర్రె కాపరుల సంఘం సొసైటీ అధ్యక్షుడు రాజు, మల్లేష్, మల్లయ్య, ఒగ్గు నర్సింలు, సూరన్న, గూడెం అశోక్ పాల్గొన్నారు.

రాయికోడ్‌లో..

రాయికోడ్(అందోల్): మండలంలోని సింగితం గ్రామంలో సోమవారం దొడ్డి కొమురయ్య జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ సంతోష్ పాటిల్, ప్రభాకర్, కురుమల ఉద్యమనేత రాజు ,అంజయ్య పాల్గొన్నారు.

హత్నూరలో..

హత్నూర(సంగారెడ్డి): దౌల్తాబాద్ తెలంగాణతల్లి విగ్రహం వద్ద దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించినవారిలో సర్పంచ్ ఎల్లయ్య, బక్క రవి, శ్రీశైలం, మల్లేశం, రాములు, హరిబాబు, జనార్దన్, శ్రీనివాస్, మహేష్, నర్సింలు, పెంటేష్ ఉన్నారు.

మునిపల్లిలో...

మునిపల్లి(అందోల్): దొడ్డి కొమురయ్య జయంతి ఎంపీపీ సమావేశ మందిరంలో ఎంపీడీఓ అంజలి దేవి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుర్మ సంఘం మండల అధ్యక్షులు తాటిపల్లి పెద్దగొల్ల మల్లేశం, వెంకటేశం, మాణయ్య, మోహన్ పాల్గొన్నారు.

జోగిపేటలో

జోగిపేట(అందోల్): జోగిపేట హనుమాన్ చౌరస్తా వద్ద దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కురుమ సంఘం యూత్ ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో కురుమలందరూ ఏకతాటిపై ఉంటూ హక్కుల కోసం పోరాడాలన్నారు. క్లాక్ టవర్ వద్ద జరిగిన కార్యక్రమంలో పట్టణ కురుమ సంఘం అధ్యక్షుడు బీర్లశంకర్ కొమరయ్య, కడాల రమేష్, చిందం కుమార్, ఊస శివశంకర్, శ్రీనివాస్, మలయ్య పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ మదీనా మసీదులో ఇఫ్తార్ విందు



ఇఫ్తార్ విందులో నీలం మధు ముదిరాజ్

పటాన్‌చెరు టౌన్: రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నీలం మధు ముదిరాజ్ అన్నారు. పట్టణంలోని శాంతినగర్ మదీనామసీదులో సోమవారం ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని మతాల సారాంశం ఒక్కటేనని, మనందరం కలిసిమెలసి ఉండటం.. పరమత సహనం పాటించటం మన సంస్కృతికి నిదర్శనమన్నారు.

◆ వట్‌పల్లి మార్కెట్ సంత వేలం రూ.7.82లక్షలు

వట్‌పల్లి(అందోల్): మండల కేంద్రమైన వట్‌పల్లి వారాంతపు మార్కెట్ సంత బహిరంగ వేలంపాట ద్వారా రూ.7.82లక్షల ఆదాయం గ్రామపంచాయతీకి చేకూరింది. సోమవారం సర్పంచ్ సురేఖ అధ్యక్షతన మార్కెట్ సంత వేలం పాట నిర్వహించగా పశువుల సంత రూ.4.39లక్షలు, తైబజార్ రూ.3.11లక్షలు, దడ్వాయి కాంటా రూ.32 వేలకు పాడారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ బుద్దిరెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షుడు అశోక్‌గౌడ్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు శివాజీరావు, కార్యదర్శి అంబర్‌సింగ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

◆ చిరుధాన్యాల వినియోగంపై అవగాహన

జిన్నారం(పటాన్‌చెరు): మండలపరిధిలోని జంగంపేటలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిరుధాన్యాలపై ఐసీడీఎస్ అధికారులు అవగాహన కల్పించారు. సర్పంచ్ వెంకటయ్య, ఎంపీటీసీ సభ్యుడు వెంకటేశంగౌడ్‌లు సోమవారం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

◆ ముందస్తు ఇంటి పన్ను చెల్లించిన వారికి రాయితీ

జహీరాబాద్ టౌన్/నారాయణఖేడ్: ముందస్తుగా ఇంటి పన్ను చెల్లించిన వారికి 5 శాతం రాయితీ ఇవ్వనున్నట్టు జహీరాబాద్, ఖేడ్ మున్సిపల్ కమిషనర్లు కె.మల్లారెడ్డి, గోపు మల్లారెడ్డి తెలిపారు. తెలిపారు. 2023–24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇంటి పన్ను ఈ నెల 30లోపు చెల్లించిన వారికి మాత్రమే రాయితీ ఇస్తామన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

◆ నేడు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

సదాశివపేట (సంగారెడ్డి): పట్టణ పరిధిలోని దుర్గ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 11 గంటలకు పట్టణ, మండల పరిధికి చెందిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరై పంపిణీ చేస్తారని బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశం పేర్కొన్నారు.

◆ వైఎస్సార్‌టీపీలో చేరికలు



వైఎస్సార్ టీపీలో చేరిన యువకులు

కొండాపూర్(సంగారెడ్డి): మండల పరిధిలోని సైదాపూర్ తండాలో పలువురు యువకులు సోమవారం వైఎస్సార్‌టీపీలో చేరారు. వీరికి సంగారెడ్డి నియోజకవర్గ కోఆర్డినేటర్ సాయినాథ్‌రెడ్డి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం సాయినాథ్‌రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల కోసం షర్మిలమ్మ చేస్తున్న పోరాటాలకు తోడుగా నిలబడడానికి యువకులు పెద్ద ఎత్తున పార్టీలోకి చేరడం అభినందనీయమన్నారు. రానున్న ఎన్నికల్లో సంగారెడ్డి నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ తెలంగాణ పార్టీ జెండా ఎగురవేస్తామన్నారు. పార్టీలో చేరిన వారిలో విఠల్, ప్రకాష్, చందు, నవీన్, హరీష్, మోహన్, సురేష్‌తో పాటు మండల నాయకులు నివేదిత్‌రెడ్డి, ఎల్లయ్య, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

◆ ఘనంగా బీరప్ప జాతర

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): మండల పరిధిలోని అంకేనపల్లిలో బీరప్పస్వామి జాతరను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామిని దర్శించుకొని బోనాలను సమర్పించారు. బీరప్ప కల్యాణంలో సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆంజనేయులు, ~డీల రాంరెడ్డి, సిద్దన్న, ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాస్, నాయకులు చిరు, చింటుగౌడ్ పాల్గొన్నారు.

◆ వాటర్ ట్యాంక్ ప్రారంభం

హత్నూర (సంగారెడ్డి): మండల పరిధిలోని షేర్ ఖాన్ పల్లి శివారులోని పలుగుమిది నల్లపోచమ్మ ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం రూ.13లక్షల సొంత నిధులతో వాటర్ ట్యాంక్ నిర్మాణం చేసిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్ సోమవారం ట్యాంకును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షేర్ఖాన్ పల్లి శివారులో పలుగు పోచమ్మ ఆలయ ప్రాంగణంలో 35,000 లీటర్ల సామర్థ్యంతో నిర్మించిన వాటర్ ట్యాంక్ భక్తుల సౌకర్యార్థం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీనారాయణ, ప్రభాకర్, సుదర్శన్ గౌడ్, పాల్గొన్నారు.

◆ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన

సదాశివపేట రూరల్ (సంగారెడ్డి): మండల పరిధిలోని నాగ్సాన్‌పల్లిలో పంచాయతీ భవనం నిర్మాణ పనులను సోమవారం ఎంపీపీ తొంట యాదమ్మ కిష్టయ్య, రాష్ట్ర చేనేత సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ కుమారుడు చింతా సాయినాథ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు లక్ష్మి శేఖర్, పబ్బతి లక్ష్మారెడ్డి, శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంజన్న, సొసైటీ చైర్మన్ రత్నాకర్‌రెడ్డి, నాయకులు సుధీర్ రెడ్డి, సుధాకర్, హరీష్, గణేష్ పాల్గొన్నారు.

◆ మంత్రి సమక్షంలో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక

సంగారెడ్డి మున్సిపాలిటీ: ప్రతి ఒక్కరూ పార్టీ పటిష్టతకు కృషి చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు సూచించారు. సోమవారం చౌటకూర్ మండలం చక్రియాల గ్రామం మాజీ సర్పంచ్, సర్పంచుల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు ఆందోల్ కృష్ణ గ్రామంలోని 30 మందితో కలిసి ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్ రావు కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు అనంతరామ్ రెడ్డి, మల్లేశం, గోపాల్, కృష్ణ తదితరులకు పార్టీ కండువా కప్పి వారిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చౌకంపల్లి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

◆ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు

జిన్నారం(పటాన్‌చెరు): దొంగతనం చేశాడన్న నెపంతో తన భర్తను అతి కిరాతకంగా హతమార్చిన వారిని కఠినంగా శిక్షించడంతోపాటు, ఆశ్రయం కల్పించాలని కోరుతూ ఓ భార్య సోమవారం ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేసింది. గుమ్మడిదల గ్రామానికి చెందిన మల్లేశ్ బోర్ల వద్ద చోరీ చేస్తున్నాడని కొంతమంది ఇటీవల హత్య చేసిన విషయం తెలిసిందే. డీబీఎఫ్ జాతీయకార్యదర్శి శంకర్, రాష్ట్ర కార్యదర్శి కల్పన ఆధ్వర్యంలో మృతుడి భార్య మీనాక్షి ఎస్సీ, ఎస్టీ కమిషన్, మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేసింది.

◆ జెడ్పీటీసీ సభ్యుడు రమేశ్‌కు మాతృవియోగం

జోగిపేట(అందోల్): అందోలు జెడ్పీటీసీ సభ్యుడు ఖాదిరాబాద్ రమేశ్ తల్లి కె.శ్యామమ్మ అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. మంగళవారం మండల పరిధిలో అక్సాన్‌పల్లి గ్రామంలో అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.